# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 12 జూలై 2025 | పేజీలు 8




మేడిపల్లి మండలం బోడుప్పల్‌లో ప్రభుత్వ భూమి పరిశీలనలో అదనపు కలెక్టర్..

# మేడిపల్లి మండలంలో.. అడిషనల్ కలెక్టర్ పర్యటన..

## బోడుప్పల్ సర్వే నెం.63 ప్రభుత్వ భూమిని పరిశీలించిన అదనపు కలెక్టర్..

## పర్యటనలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహశీల్దార్ ఉన్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 11: ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కబ్జాలకు గురికాకుండా భూములు కాపాడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.. శుక్రవారం మేడిపల్లి మండలం బోడుప్పల్ గ్రామంలోని సర్వే నెంబర్ 63 ప్రభుత్వ భూమిని, అసైన్డ్ ల్యాండ్‌ను, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి సందర్శించి, పరిశీలించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 63లోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి ఎంఆర్ఓ హసీనను ఆదేశించారు.. అదే సర్వే నెంబర్లోని అసైన్డ్ ల్యాండ్‌ను కూడా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేశారు.



## బలహీన వర్గాల నేత కాబట్టే రాజాసింగ్
# రాజీనామా ఆమోదించారు




హైదరాబాద్ పెన్ పవర్:బలహీన వర్గాల నేత కాబట్టే ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను ఆమోదించారని అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బండి సంజయ్ ను కారణం లేకుండానే అధ్యక్ష పదవి నుంచి తొలగించి..అగ్ర వర్ణాల వాళ్లను అధ్యక్షులుగా నియమించారని చెప్పారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకమని అన్నారు. ప్రతిపక్ష పార్టీలలో ఉన్న బీసీ నాయకులెవరైనా బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడొద్దని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎవరి పోరాటం కాదని.. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేశామని చెప్పారు. దెయ్యాలను రెచ్చకొట్టొద్దని.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవొద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికే 18 నెలలు వాయిదా పడ్డాయని..అన్ని పార్టీలు సహకరించాలన్నారు. ఉక్కు కవచంగా

-2 లో

# గ్రేవియార్డ్‌లో..!
# చెత్త డంపింగ్..!

## స్థానికుల ఫిర్యాదులు చేసినా అల్వాల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం..?



-2 లో

- సర్వే నెంబర్ 191లోని హిందూ గ్రేవియార్డ్‌లో చెత్తడంపింగ్ సమస్య..
- తమ పూర్వీకుల బొందలగడ్డలో చెత్త డంపింగ్‌పై స్థానికుల ఆవేదన..
- నేషనల్ యూమనరైట్స్ కమిషన్‌కి స్థానికుల ఫిర్యాదు..
- అడిషనల్ కలెక్టర్‌లతో యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు గ్రేవియార్డ్ పరిశీలన..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, అల్వాల్ తహశీల్దార్ రాములు వెంట ఉన్నారు..

# ఐక్యంగా ఉంటేనే హక్కులు దక్కుతయ్...

## సింహ గర్జనతో కొంతమంది నోర్లు మూతపడ్డయ్: కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి



### విద్య, ఉపాధి, ప్రమోషన్లలో మాలలు నష్టపోయారు

హైదరాబాద్ పెన్ పవర్: మాలలు ఐక్యంగా ఉన్నప్పుడే వారికి దక్కాల్సిన హక్కులు దక్కుతాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్? వెంకటస్వామి అన్నారు. మాలల సింహ గర్జనతో కొంత మంది నోర్లు మూతపడ్డాయని చెప్పారు. లక్డికాపూల్‌లోని వాసవీ

-2 లో



# గ్రేవియార్డ్‌లో..! చెత్త డంపింగ్..!

## స్థానికుల ఫిర్యాదులు చేసినా అల్వాల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం..?

- సర్వే నెంబర్ 191లోని హిందూ గ్రేవియార్డ్‌లో చెత్తడంపింగ్ సమస్య..
- తమ పూర్వీకుల బొందలగడ్డలో చెత్త డంపింగ్‌పై స్థానికుల ఆవేదన..
- నేషనల్ యూమనరైట్స్ కమిషన్‌కి స్థానికుల ఫిర్యాదు..
- అడిషనల్ కలెక్టర్‌లతో యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు గ్రేవియార్డ్ పరిశీలన..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, అల్వాల్ తహశీల్దార్ రాములు వెంట ఉన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 11:** హిందూ గ్రేవియార్డ్‌లో మున్సిపల్ చెత్తడంపింగ్ చేయడంపై, మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో, స్థానికులు నేషనల్ యూమన్ రైట్స్ కమిషన్‌కి ఫిర్యాదు చేశారు.. శుక్రవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి(రెవెన్యూ), రాధికా గుప్తా (లోకల్‌బాడీ)తో కలిసి యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు మచ్చబొల్లారంలోని గ్రేవియార్డ్‌ను సందర్శించి చెత్తడంపింగ్‌ను పరిశీలించారు.. వివరాల్లోకి వెళ్ళితే.. మేడ్చల్ జిల్లా అల్వాల్ మండల పరిధిలోని మచ్చబొల్లారం సర్వే నెంబర్ 191 ప్రభుత్వ భూమిలో కొంత హిందూ గ్రేవియార్డ్‌కి ప్రభుత్వం కొన్నేండ్ల క్రితమే కేటాయించింది.. గ్రేవియార్డ్‌లో మున్సిపల్ చెత్త డంపింగ్ చేయడంపై వ్యతిరేకించారు.. పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో.. చెత్త డంపింగ్ ప్రక్రియపై ఆవేదన చెందిన స్థానికులు, నేషనల్ యూమన్ రైట్స్ కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు.. దీంతో కమిషన్ సభ్యురాలు మచ్చబొల్లారం సందర్శన సందర్భంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో, అదనపు కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, స్థానిక తహసీల్దార్ రాములు గ్రేవియార్డ్‌ను సందర్శించారు.. గ్రేవియార్డ్‌లో తమ పూర్వీకులను ఖననం చేసిన అదే బొందలగడ్డ స్థలంలో చెత్తడంపింగ్ ప్రక్రియ అవమాన కరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.. వెంటనే చెత్తను తొలగించి గ్రేవియార్డ్‌ను అప్పగించాలని స్థానికులు డిమాండ్ చేశారు..

## ఐక్యంగా ఉంటేనే హక్కులు దక్కుతయ్...

- మొదటి పేజి తరువాయి

సేవా కేంద్రంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాము సింహ గర్జన సభ ఏర్పాటు చేసినప్పుడు అది స్పాన్సర్? ప్రోగ్రాం అని ఎద్దేవా చేసిన వారికి చెంపపెట్టు లాంటి సమాధానాన్ని మాలలు తమ సంఘటిత శక్తితో చూపించారన్నారు. ఇంతకాలం సంఘటితంగా లేకపోవడం వల్లే విద్య, ఉపాధి, ప్రమోషన్లలో అన్యాయానికి గురయ్యారని చెప్పారు. ఎవరికైనా అన్యాయం జరిగితే తాను ఉండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎస్సీ రిజర్వేషన్? అంశంపై న్యాయం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు.

## బలహీన వర్గాల నేత కాబట్టే రాజాసింగ్ రాజీనామా ఆమోదించారు

- మొదటి పేజి తరువాయి

నిలపడి బీసీ రిజర్వేషన్లను కాపాడుకుంటామని చెప్పారు పొన్నం. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించిన సంగతి తెలిసిందే. తెలంగాణ బీజేపీలోని పరిణామాలకు నిరసనగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి.. తన రాజీనామా లేఖను బీజేపీ హైకమాండ్ కు పంపించారు. వారం రోజుల తర్వాత రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది బీజేపీ హైకమాండ్. ఈ మేరకు 2025, జూలై 11వ తేదీన బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ అధికారికంగా ప్రకటించారు.

## మావోయిస్టులకు మరో బిగ్ షాక్.. పోలీసుల ఎదుట 22 మంది నక్సలైట్లు లొంగుబాటు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ కగార్?తో కోలుకోలేని దెబ్బతిన్న మావోయిస్టులకు మరో భారీ షాక్ తగిలింది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. నారాయణపూర్ ఎస్పీ ఎదుట నక్సలైట్లు సరెండర్ అయ్యారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 37 లక్షల రూపాయలు రివార్డ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సరెండర్ అయిన వారిలో కొందరు సెకండ్ కేడర్?కు చెందిన కీలక నేతలు ఉన్నట్లు సమాచారం. వరుస ఎన్ కౌంటర్లలో భారీగా ప్రాణ నష్టం చవిచూస్తోన్న నక్సలైట్లకు.. తాజాగా ఒకేసారి 22 మంది లొంగిపోవడం భారీ ఎదురు దెబ్బనంటున్నారు. కాగా, 2026 మార్చి 31 లోపు దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్రంలోని మోడీ సర్కార్ శపథం చేసిన విషయం తెలిసిందే. ఇందుకోసం మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఆపరేషన్ కగార్లో భాగంగా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో భద్రతా దళాలు పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య పలుమార్లు ఎన్ కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్లలో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు మరణించారు. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ నంబాల కేశవరావు, కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, సుధాకర్, భాస్కర్ వంటి కీలక నేతలతో సహా అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.

## గోదావరికి భారీగా వరద నీరు... కంట్రోల్ రూం నెంబర్లు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఎండి ప్రఖర్ జైన్ శుక్రవారం వెల్లడించారు. నదిలో నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37.2 అడుగులకు చేరుకుందని ప్రఖర్ జైన్ తెలిపారు. అదేవిధంగా, ధవళేశ్వరం వద్ద ప్రస్తుతానికి ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2.9 లక్షల క్యూసెక్కులుగా నమోదైందని పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో, దిగువ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. వరద పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు అత్యవసర సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, కొన్ని కీలక సూచనలను ఏపీఎస్‌డీఎంఏ జారీ చేసింది. బోట్లు, మోటార్ బోట్లు, స్టీమర్లతో నదిలో ప్రయాణించవద్దని స్పష్టం చేసింది. అలాగే, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్లడం వంటివి పూర్తిగా నివారించాలని హెచ్చరించింది. స్థానిక అధికారులు, విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని, ప్రజలు వారి సూచనలను తప్పక పాటించాలని ప్రఖర్ జైన్ కోరారు.

## అందుకే మూడు రోజులు వర్షాలు.. తేల్చిచెప్పిన వాతావరణ శాఖ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మరో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చెప్పింది. ఈ నెల 13వ తేదీ వరకూ వర్షాలు తప్పవని తేల్చింది. నైరుతి రుతుపవనాలు వేగంగా కదలడంతో పాటు అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచించింది. కొన్ని జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. బలమైన ఈదురుగాలులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ కేంద్ర అధికారులు చెబుతున్నారు.

**ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్...**

తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ను వాతావరణ శాఖ జారీ చేసింది. ఈ నెల 13వ తేదీ వరకూ వర్షాలు

పడే ఛాన్స్ ఉందని తెలిపింది. సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, జనగమామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

# సీనియర్లు సిద్ధం కావాల్సిందేనా... మళ్లీ పిలుపు వస్తుందా?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు పెరిగాయి. మార్పులు తప్పవని మొన్న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, వార్నింగ్ ల తర్వాత మళ్లీ పెద్దోళ్లలో ఆశలుపెరుగుత్నున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియారిటీ అని పక్కన పెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎప్పుడు బాధ్యతలను స్వీకరించినా ఖచ్చితంగా కొందరు కేబినెట్ లో ఉంటారు. గత మూడు సార్లు అదే జరిగింది. 1995, 1999, 2014 లో చంద్రబాబు కాబినెట్ ఆ ఫేస్ లే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ కూర్పులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు.



**నాటి సీఎం అంటే అదేనంటూ...**

చంద్రబాబు మంత్రివర్గం సమావేశంలో మరొక మాట కూడా అన్న విషయాన్ని సీనియర్ నేతలు గుర్తు చేస్తున్నారు. 1995 నాటి ముఖ్యమంత్రిని తనలో చూస్తారని చంద్రబాబు చెప్పడాన్ని బట్టి చూస్తే నాటి నుంచి అనేక మంది మంత్రులు యాక్టివ్ గా ఉండేవారు. మీడియా సమావేశాలు ఎప్పటికప్పుడు పెడుతూ అప్పటి ప్రతిపక్షాలపై విమర్శలు తీవ్ర స్థాయిలో చేసేవారు. సబ్జెక్ట్ పై అవగాహన ఉండటంతో అనర్గళంగా మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పేవారు. నీటిపారుదల శాఖ కాని, హోంశాఖ కానీ, విద్యుత్తు శాఖ కానీ, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ ఇలా అన్ని శాఖలపై అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు.

**పట్టీపట్టనట్లుగా...**

అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు.

**మార్పు గ్యారంటీ అని...**

మార్పు ఎప్పుడన్నది తెలియకపోయినా .. మార్పు గ్యారంటీ అన్న సంకేతాలు మాత్రం బలంగా నేతల్లోకి వెళ్లాయి. చంద్రబాబు హెచ్చరికల తర్వాత కుర్ర మంత్రులు కొంత కలవరపడి స్పందిస్తున్నా అప్పటికే ఇచ్చిన సమయం దాటి పోవడంతో పాటు ఈ బ్యాచ్ తో ముందుకు వెళితే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చంద్రబాబు అంచనాకు వచ్చారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అందుకే సీనియర్లను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకుని విపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పెద్దోళు మళ్లీ పంచెలు బిగించి పసుపు పార్టీలో యాక్టివ్ అవుతున్నట్లే కనిపిస్తుంది.

# ఆర్కే నాయుడు..అదరగొట్టాడా...? ఇన్విస్టిగేషన్ సినిమాలో హైలెట్ అయిందా?

**హైదరాబాద్ పెన్ పవర్:**బుల్లి తెర ప్రేక్షకుల సూపర్ స్టార్ ఎవరు అంటే ఠక్కున ఆర్కే నాయుడు పేరు చెబుతారు. అనేక సీరియల్స్ ద్వారా మహిళల మనసుల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్నారు. మొగిలి రేకులు సీరియల్ ద్వారా అందరి మనసులో హీరో అయ్యాడు. టీవీ సీరియల్స్ ను ఎక్కువగా మహిళలు చూసి ఉద్వేగ్నతకు లోనవుతుంటారు. అందులో ఇన్ వాల్వ్ అయిపోతారు. మహిళలు ఎక్కువ మంది అభిమానించే ఆర్కే నాయుడు అలియాస్ సాగర్ కు వయసుతో సంబంధం లేకుండా ఫ్యాన్స్ ప్రతి ఇంట్లో ఉన్నారు. అందుకే ఆర్కే నాయుడు అంటే అంత అభిమానం. మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవికి కూడా సాగర్ అంటే వల్లమాలిన అభిమానం. అంజనాదేవి తండ్రి పేరు కూడా ఆర్కే నాయుడు కావడంతో ఆమె ఆ పేరుతో ఉన్న సాగర్ ను అభిమానించేవారట.




**పోలీస్ ఆఫీసర్ పాత్రలో...**

అలాంటి ఆర్కే నాయుడు నటించిన మూవీ ది 100 సినిమాతో చాలా కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్ పైకి వచ్చేశారు. ఈ మూవీ నేడు విడుదలయింది. ఈ సినిమాలో ఆర్కే నాయుడు ఒక పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తుండగా ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే ఒడిశాకు చెందని దోపిడీ ముఠా కేసును చేధించే పనిలో పడతాడు. అయితే హీరోయిన్ ఆర్తి కూడా ఈ ఒడిశా ముఠా బాధితరులేనని తన దర్యాప్తులో తెలుసుకున్న సాగర్ ఆ ముఠాను వలపన్ని పట్టుకుంటాడు. కానీ ఆర్తికి జరిగిన అన్యాయంలో ఒడిశా ముఠా ప్రమేయం లేదని తెలుసుకుని దర్యాప్తును ఈ కేసులో మరింత లోతుగా చేస్తాడు. సినిమా యావత్తూ క్రైమ్ ఇన్విస్టిగేషన్ నేపథ్యంలోనే సాగుతుంది. అయితే ఇలాంటి కథలు గతంలో తెలుగులో బోలెడు వచ్చాయి.

**ఆసక్తిని రేకెత్తించేలా...**

కానీ అయితే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించేలా దర్శకుడు రాఘవ్ ఓంకార్ శశిధర్ ప్రయత్నం చేశాడు. దర్శకుడు చేసిన ప్రయత్నం ఫలించిందనే చెప్పాలి. ఈ సినిమాలో ఆర్కే నాయుడు ఐపీఎస్ అధికారిగా అందరినీ మెప్పించాడు.

ఫస్ట్ హాఫ్ లో క్రైమ్ ఇన్విస్టిగేషన్ మొదలు కావడంతో ప్రేక్షకుడు కుర్చీ నుంచి కదలడు. అయితే సినిమాలో వస్తున్న సీన్లు ప్రేక్షకుడు ఎప్పటికప్పుడు అంచనాలకు తగినట్లుగానే నడవటం రొటీన్ అని చెప్పలి. అయితే పరిశోధన విషయంలో ఈ మూవీకొంత సక్సెస్ అయిందనే చెప్పాలి. మొత్తం మీద బుల్లితెరపై మెప్పించి లక్షలాది మంది ఫ్యాన్స్ ను సొంతం చేసుకున్న ఆర్కే నాయుడు ఈ మూవీలో కూడా బాగాకనిపించిమెప్పించాడన్న ప్రశంసలు అందుకున్నాడు. టాక్ మాత్రం పరవాలేదు అనిపించేలా ఉందన్నది టాలీవుడ్ వర్గాల టాక్.

# మహిళల ఉచిత బస్సు పథకం అమలుపై ఆర్టీసీ పునరాలోచనలో పడిందా?




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి. అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోనన్నహామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి.

**కనెక్షన్ కట్ చేసి...**

ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి.

**వాలంటీర్ల వ్యవస్థను...**


జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్థమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. ప్రజలకు కూడా అసలు వైసీపీ నేతలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో స్థానిక నాయకత్వానికి, ప్రజలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. ఈ కారణంగానే గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వాలంటీర్లు వెళ్లలేదు. కార్యకర్తలు వెళ్లలేదు. ఫలితంగా పదకొండు సీట్లకే పరిమితమవ్వాల్సి వచ్చింది.

**మద్యం దుకాణాల విషయంలోనూ...**

ఇక మద్యం దుకాణాల విషయంలోనూ జగన్ ది తప్పుడు నిర్ణయమేనని వైసీపీనేతలు బాహాటంగా చెబుతున్నారు. ఎప్పుడూ లేనిది చరిత్రలో తొలిసారి ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహించడమేంటని, ఆ దుకాణాలు ఉంటే వేలంలో తాము సాధించుకుని పదో పరకో సంపాదించుకునే అవకాశాన్ని కూడా జగన్ పోగొట్టారని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ అధికారంలోకి రావడానికి తమ జేబు నుంచి డబ్బులు తీసి ఖర్చు పెట్టుకున్నా తర్వాత ఐదేళ్ల పాటు సంపాదించుకునే మార్గం లేక ఆర్థికంగా నష్టపోయామన్న ఆవేదన అందరిలోనూ ఉంది.

# అన్నామంటే అన్నారంటారు కానీ..? జరుగుతున్నదిదేగా?

**హైదరాబాద్ పెన్ పవర్:**జనసేన పార్టీలో కిందిస్థాయి నేతల్లో అసంతృప్తి ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది తర్వాత క్రమంగా బయటపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నాయకత్వం అవలంబిస్తున్న వైఖరి పట్ల కొందరు మౌనంగా ఉండి నిరసన తెలుపుతుండగా, మరికొందరు మాత్రం బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. అయితే ప్రశ్నించేవారిపై మాత్రం జనసేన వేటు వేయడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పిన పవన్ కల్యాణ్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పని మానేసి వాస్తవ విషయాలను ప్రశ్నించిన వారిపై చర్యలు తీసుకోవడం ఏంటన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. కేవలం ఒక్క ప్రాంతంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికులు, ఆ పార్టీ నేతలకు సంబంధించిన మనోవేదన ఇలాగే ఉంది.




**నాయకుల్లో అసంతృప్తి...**

ఆ మధ్య నెల్లూరు జిల్లాకు సంబంధించిన జనసేన నేత ఒకరు తాము గత ఎన్నికల్లో ఎంతో ఖర్చు చేసుకుని ఆర్థికంగా నష్టపోయామని, అప్పుల ఊబిలో కూరుకుపోయాయమని తమకు పదవులు ఇవ్వకపోగా, కనీసం కాంట్రాక్టు పనులు కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన చెందారు. ఇక తాజాగా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కొవ్వూరు నియోజకవర్గం లో జనసేన పార్టీ కి అన్యాయం జరుగుతుందని జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు ఆధ్వర్యంలో రోడ్ కం రైల్వే బ్రిడ్జి దగ్గర కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడం పార్టీలో కలకలం రేపింది. 14 సొసైటీలకు గాను. 13 టిడిపికి . 1 జనసేనకు కేటాయించారని, ఇది పొత్తు ధర్మమా అని కొవ్వూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి టీవీ రామారావు ప్రశ్నించారు.

**పదవి నుంచి తప్పించి నంత మాత్రాన...**

రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూ ఇదే పొత్తు ధర్మం పాటిస్తే జనసేన పరిస్తితి ఏమిటి కొవ్వూరు నియోజకవర్గమలో జనసేన మనుగడ ఉండకూడదు అని కొంతమంది టీడీపీ నాయకుల ఆలోచన అని అన్నారు. అయితే దీనికి సంబంధించిన సీరియస్ అయిన జనసేన నాయకత్వం పార్టీ నియమాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంది. మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావును కొవ్వూరు ఇన్ ఛార్జి పదవి నుంచి తప్పించింది. జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా టీవీ రామారావు వ్యవహరిస్తున్నారు. కార్యకర్తలతో ఆయన ఆందోళనకుదిగడం జనసేన సీరియస్ గా తీసుకుంది. వెంటనే ఆయనను ఇన్ ఛార్జి పదవి నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది. పార్టీ విధి విధానాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టడం నియామవళిని ఉల్లంఘించడమేనని, తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జనసేన పార్టీ లేఖలో తెలిపింది.

**పొత్తు ధర్మం పాటించకపోతే...**

ఈ వేటు వేయడంతో పార్టీ నేతలు కాస్త ఆగడం అయితే జరగొచ్చేమో కానీ.. కనీసం నేతల బాధలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న నాయకత్వానికి మాత్రం సరైన సమయంలో హ్యాండ్ ఇవ్వడానికి కూడా నేతలు సిద్ధంగా ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి. కేవలం పొత్తు ధర్మంలో భాగంగా రావాల్సిన వాటాను గురించి అడిగితే దానికి ఆగ్రహం ఎందుకని? కూటమి లో పొత్తు ధర్మాన్నిపాటించాల్సిన అవసరం ఎవరికైనా ఉంటుందని అంటున్నారు. ఎంతమందిపై ఇలా వేటు వేస్తారన్న ప్రశ్న కూడా తలెత్తుంది. గత ఎన్నికల సమయంలో అందరం సమిష్టిగా పనిచేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చిందని గుర్తు చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో కథనాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ పొత్తు ధర్మాన్ని పాటించేలా టీడీపీపై వత్తిడి తెస్తారా? లేదా? అన్నది చూడాలి. లేకపోతే క్యాడర్ తో పాటు లీడర్లు కూడా జెండాకు దూరమయ్యే అవకాశాలున్నాయన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. వేటు వేయడం సొల్యూషన్ కాదని, అక్కడ సమ్యను పరిష్కరించే ప్రయత్నాన్ని పవన్ చేయాలని కోరుతున్నారు.

# ఎక్కడున్నా దాక్కున్నా పట్టుకుంటామన్న పోలీసులు... వదిలేదే లేదంటున్న బాధితులు




**హైదరాబాద్ పెన్ పవర్:**నమ్మకం అనేది నేడు పెట్టుబడి. ఆశను ఎరగా వేసి అమాయకులను లూటీ చేసిన వారిని అనేక మందిని చూశాం. కానీ ఈ జంట దందాగిరీ వేరు. ప్రజల నుంచి సేకరించిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపేందుకు పక్కా ప్లాన్ వేశారు. పారిపోయిన తర్వాత ఎక్కడ ఉండాలో కూడా ముందుగానే ప్లాన్ చేసుకుని అందుకు తగినట్లుగా అన్నీ ఏర్పాటు చేసుకున్న తర్వాత వన్ ఫైన్ మార్నింగ్ బిచాణా ఎత్తేశారు. బెంగళూరులో ఒక చిట్ ఫండ్ బారినపడి వందలామది బాధితులు ఇబ్బందులు పడుతున్నానరు. కేరళకు చెందిన ఒక జంట బెంగళూరుకు వచ్చి A&A చిట్స్ అండ్ ఫైనాన్స్ సంస్థను ఏర్పాటు చేసింది.

**కేరళకు చెందిన...**

కేరళలోని ఆలప్పుజా కుచెందిన టోమీ ఎ. వర్గీస్ షినీ టోమీలు భార్యాభర్తలు. సులువుగా డబ్బులు సంపాదించాలనుకున్నారు. కానీ సొంతరాష్ట్రమయితే ఇబ్బదులుంటాయని భావించి పొరుగు రాష్ట్రమైన బెంగళూరుకువచ్చి స్థిరపడ్డారు. అక్కడ A&A చిట్స్ అండ్ ఫైనాన్స్ సంస్థను ఏర్పాటు చేసి పదిహేను నుంచి ఇరవై శాతం లాభాలు వస్తాయని, పెట్టుబడులు పెట్టాలని ప్రజలను కోరింది. దీంతో దాదాపు నాలుగు వందల మంది వరకూ ఈ చిట్ ఫండ్ సంస్థలో పెట్టుబడి పెట్టారు. అంటే దాదాపు నలభై కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారు.

**ఇరవై ఐదేళ్లుగా...**

గత ఇరవై ఐదేళ్ల నుంచి బెంగళూరులో నమ్మకంగా ఉంటున్న ఈ జంట పెట్టుబడి దారుల నుంచి సేకరించిన నలభై కోట్ల రూపాయలతో పరారయ్యారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఈ నెల 3వ తేదీన వారు టూరిస్ట్ వీసాతో కెన్యాకు పారిపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది. వారి బ్యాంకు ఖాతాలను, ఆర్థిక లావాదేవీలను పరిశీలించారు. తొలి నాళ్లలో చెల్లింపులు బాగా చేసి రాను రాను ఆలస్యం చేస్తూ చివరకు జంట మాయమైంది. ఒకవైపు ఐపీఎల్ ఛాంపియన్ గా గెలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో విజయోత్సవాలు నిర్వహించే సమయంలో జంట జెండా పీకేసింది. అయితే కెన్యాకు కాదు కదా? ఎక్కడకు వెళ్లినా పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు. వారి కోసం గాలిస్తున్నారు. కెన్యా నుంచి ఇక్కడకు తీసుకు వచ్చే ప్రయత్నాలను పోలీసు శాఖ చేస్తున్నట్లు సమాచారం.

## వాహనదారులు అలర్ట్..ఆ మూడు రోజులు సికింద్రాబాద్ వైపు వెళ్లకండి




**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు.

### బోనం సమర్పించనున్న సీఎం

జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అథ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటుంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

## బండి సంజయ్‌కు రాజాసింగ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు బండి సంజయ్ 54వ పుట్టినరోజు కావడంతో ఆయనకు పలువురు నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. “కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్న గారికి హార్దిక జన్మదిన శు భాకాంక్షలు” అంటూ రాజాసింగ్ ట్వీట్ చేశారు.కేంద్ర మంత్రి అమిత్ షా కూడా బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, భగవంతుడు మీకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ఆనందాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఇదే నిబద్ధతతో, ఉత్సాహంతో దేశానికి సేవను కొనసాగిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అమిత్ షా ‘ఎక్స్’ వేదికగా శుభాకాంక్షలు తెలియజేయగా, బండి సంజయ్ ధన్యవాదాలు తెలుపుతూ రీట్వీట్ చేశారు.

# HCAస్కాంలో రూ. 170 కోట్ల గోల్ మాల్ జరిగింది: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్న HCA స్కాంను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి. %ఎజూ% గతంలో ఉన్నట్లు లేదని.. అలా ఉండుంటే ప్రతి సంవత్సరం తెలంగాణ నుంచి ఒక క్రికెటర్ బయటికి వచ్చేవాడని అన్నారు గురువారెడ్డి. HCAలో ఇప్పటిదాకా సుమారు రూ. 170 కోట్ల స్కాం జరిగిందని అన్నారు గురువారెడ్డి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సిటీ వరకే పరిమితం అయిందని అన్నారు. HCA లో ఎవరు ప్రెసిడెంట్ గా ఉన్నా అవినీతి జరుగుతుందని అన్నారు. బీసీసీఐ ప్రతి సంవత్సరం రూ. 100 కోట్లకు వరకు ఇస్తుందని.. ఐపిఎల్ నిర్వహణకు %ఎజూ% కు నిధులు వస్తాయని అన్నారు. విజిలెన్స్ వారు ఎంక్వారీ చేయడం.. తర్వాత సీఐడీ ఎంటర్ అవ్వడంతో పూర్తి స్థాయి దర్యాప్తు చేసి దోషులను శిక్షించారని అన్నారు. ఫేక్ క్లబ్ క్రియేట్ చేయడం డాక్యుమెంట్లు సృష్టించడం అంత బయటపడిందని అన్నారు.



జగన్ మోహన్ అనర్హుడని.. ఈసీ అతన్ని ఎలా పోటీ చేయించారని ప్రశ్నించారు గురవారెడ్డి. క్లబ్ లో ఉన్నవారు ఎందుకు సహకరించారని అన్నారు. బీసీసీఐ ఇచ్చే గ్రాంట్ గ్రౌండ్ ల అభివృద్ధి కి ,క్రీడాకారులకు ఉపయోగించాలి కానీ దుర్వినియోగం చేసారని మండిపడ్డారు. జస్టిస్ నాగేశ్వర రావు చెప్పి వివరాల ప్రకారం అంతకముందు నేర చరిత్ర ఉన్నవాళ్ళని కూడా విచారించాలని అన్నారు. ఏ క్లబ్ కూడా సొంతంగా నడపట్లేదని.. ఇందులో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దల సహకారం ఉందా అని ప్రశ్నించారు. ఈ స్కాంలో కేసీఆర్ కూతురు కవిత హస్తం కూడా ఉందని.. తన బంధువు జగన్మోహన్ రావు కు అండగా ఎమ్మెల్సీ కవిత ఉందని అన్నారు గురువారెడ్డి. క్లబ్ లలో ఉన్న 217 మంది సభ్యులు అందరూ దొంగలే అని.. పబ్లిక్ కి సంబంధించిన కోట్ల రూపాయలు ఎలా వాడుకున్నారని ప్రశ్నించారు గురవారెడ్డి. దీని వెనక రాజకీయ నాయకులు ఎవరున్నా అన్ని బయట పెడతానని అన్నారు.

# బీ కేర్ ఫుల్.. ఎనీ టైం..ఎనీ ప్లేస్.. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో మందు ప్రియులు అలర్ట్. ముఖ్యంగా మందు కొట్టి డ్రైవింగ్ చేసే వారికి పోలీసులు ఝలక్ ఇవ్వబోతున్నారు. దేలో హాయిగా పార్టీలకు అటెండ్ అవ్వొచ్చు.. మందుకొట్టి డ్రైవ్ చేసినా ఎవరూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయరని ధీమాగా ఉండకండి. ఎందుకంటే.. ఇక నుంచి హైదరాబాద్ లో ఎప్పుడుపడితే అపుడు..ఎక్కడ పడితే అక్కడ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసేందుకు రెడీ అవుతున్నారు. అంతేగాకుండా బ్రీత్ ఎనలైజర్ టెస్టులో 30 ఎంజీ వచ్చినా కఠిన చర్యలు తీసుకోనున్నారు. హైద్రాబాద్ ట్రాఫిక్ ఆడిషినల్ డీసీపీ రామదాసు ఏమన్నారంటే.? హైద్రాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించాం. హైద్రాబాద్ సీపీ సీవీ ఆనంద్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ ఆదేశాలతో ఈ మెగా డ్రంక్ ఎండ్ డ్రైవ్ నిర్వహించాం. కేవలం రాత్రి వేళల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తారనే ధ్యాసలో ప్రజలు ఉన్నారు. ఇక నుంచి ఎనీ టైం, ఎనీ ప్లేస్ లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తాం. హైద్రాబాద్ నగరంలో రోడ్డు ప్రమాదాలు అరికట్టే విదంగా చర్యలు తీసుకుంటున్నాం. మద్యం సేవించినప్పుడు విచక్షణ జ్ఞానం కోల్పోతారు. మద్యం మత్తులో రాష్ డ్రైవింగ్ వల్ల అమాయక ప్రజలు బలవుతున్నారు. దేశ వ్యాప్తంగా 2024 లో రోడ్డు ప్రమాదాల వల్ల లక్షా 80 వేల మంది చనిపోయారు. అందులో 40 శాతం డ్రంకెన్ డ్రైవ్ కారణంగా జరిగాయి. 13వేల మంది ఏడాదిలో డ్రంకెన్ డ్రైవ్ వల్ల మరణిస్తున్నారు.అందుకే ఇక నుంచి డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో 30 %ఎన్త్ర% కంటే ఎక్కువ వస్తే చర్యలు తీసుకుంటాం. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వరుసగా పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటాం. యువత డ్రంక్ ఎండ్ డ్రైవ్ లో వరుసగా దొరికి జీవితాలు నాశనం చేసుకోవద్దు. స్కూల్ బస్ డ్రైవర్ లు కూడా మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్లు సమాచారం ఉంది. స్కూల్ బస్ డ్రైవర్ ల పై కూడా రెగులర్ తనిఖీలు చేస్తున్నాం. హైద్రాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు, ఇతర వాటిపై ఫోకస్ పెట్టి చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పారు.

# పాయింట్ బ్లాంక్‌లో కూతురి గుండెల్లోకి నాలుగు బుల్లెట్లు దించాడు: రాధిక పోస్టుమార్టం రిపోర్టులో షాకింగ్ విషయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**చండీఘర్: యువ టెన్నిస్ ప్లేయర్ రాధిక యాదవ్ హత్య కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. తండ్రి చేతిలో దారుణ హత్యకు గురైన రాధిక యాదవ్ పోస్టుమార్టం రిపోర్టులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. రాధిక ఛాతీలో నాలుగు బుల్లెట్లు దిగినట్లు అటాప్సీ రిపోర్టులో తేలింది. పోస్ట్?మార్టం రిపోర్ట్ రాధిక హత్యపై కొత్త అనుమానాలను లేవనెత్తింది. ఎందుకంటే.. రాధికపై వెనుక నుంచి మూడు రౌండ్ల ఫైరింగ్ జరిగిందని ఎఫ్ఐఆర్?లో పేర్కొన్నారు పోలీసులు. కానీ తాజాగా వెలువడిన పోస్ట్ మార్టం రిపోర్ట్ మాత్రం పోలీసుల ఎఫ్ఐఆర్?కు పూర్తి విరుద్ధంగా ఉంది. పోలీసులు రాధికపై వెనక నుంచి మూడు సార్లు కాల్పులు జరిగాయని పేర్కొంటే.. పోస్టుమార్టం రిపోర్టులో మాత్రం రాధికపై ముందు నుంచి నాలుగు రౌండ్ల ఫైరింగ్ జరిగిందని తేలింది. తన కూతురిపై తానే వెనక నుంచి కాల్పులు జరిపానని మృతురాలి తండ్రి నేరం అంగీకరించాడు. కానీ పోస్టుమార్టం రిపోర్టులో మాత్రం రాధికపై ముందు నుంచి కాల్పులు జరిగాయని తేలడం మిస్టరీగా మారింది. రాధిక యాదవ్ డెడ్?బాడీకి పోస్ట్?మార్టం చేసిన సర్జన్ డాక్టర్ దీపక్ మాథుర్ నేషనల్ మీడియా ఇండియా టూడేతో





మాట్లాడుతూ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. రాధికపై నాలుగు సార్లు కాల్పులు జరిగాయని, అన్ని బుల్లెట్ గాయాలు ఆమె ఛాతీపై ఉన్నాయని ఆయన చెప్పారు. శరీరం నుండి బుల్లెట్లను తొలగించి ఫోరెన్సిక్ పరీక్షకు పంపినట్లు తెలిపారు. నా కూతురిని వెనక నుంచి కాల్చి నేనే చంపేశానని రాధిక తండ్రి పోలీసులకు వాంగ్మూలం ఇవ్వగా.. పోస్ట్?మార్టం రిపోర్టులో మాత్రం యువతిపై ముందు నుంచి ఫైరింగ్ జరిగిందని తేలడం సస్పెన్స్?గా మారింది.కాగా, గురుగ్రాంకు చెందిన రాధికా యాదవ్ అనే టెన్నిస్ క్రీడాకారిణిని ఆమె తండ్రి దీపక్ యాదవ్ తన లైసెన్స్ రివాల్వర్?తో కాల్చి చంపిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో రాధిక తన ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ రెడీ చేస్తుండగా ఆమె తండ్రి దీపక్ యాదవ్ ఆమెపై మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ విషయం తెలుసుకున్న రాధికా అంకుల్ కుల్దీప్ యాదవ్ ఆమెను హుటాహుటిన సెక్టార్ 56లోని ఏసియా మారింగో హాస్పిటల్?కు తరలించారు.

అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రీ కూతురి మధ్య కొన్నాళ్ల నుంచి రాధికా టెన్నిస్ అకాడమీ విషయంలో గొడవలు జరుగుతున్నాయి. పైగా.. సొంతూరికి వెళ్లినప్పుడల్లా కూతురి సంపాదనతో బతకడానికి సిగ్గాశరం లేదా అని ఊరి జనం సూటిపోటి మాటలతో దెప్పి పొడిచారు. తన కూతురి క్యారెక్టర్?ను కూడా తప్పుబట్టారు. ఈ పరిణామం కూడా కూతురిపై ద్వేషాన్ని మరింత పెంచాయి. ఈ క్రమంలోనే.. కూతురిపై పగతో రగిలిపోతున్న తండ్రి రాధికా యాదవ్ చేసిన మ్యూజిక్ వీడియో ఒకటి నెట్?లో రావడం చూశాడు. ఆ వీడియోలో ఒక యువకుడి ప్రేమికురాలిగా రాధికా కనిపించింది. అసలు ఇలాంటి వీడియోలు ఎందుకు చేస్తున్నావని ఆమె తండ్రి నిలదీశాడు. ఈ విషయంలో తండ్రీకూతురి మధ్య గొడవ జరిగింది. ఇవన్నీ మనసులో పెట్టుకున్న దీపక్ యాదవ్ తన కూతురిని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. తన భార్య ఇంట్లో లేని సమయం కోసం ఎదురుచూశాడు. ఈ క్రమంలోనే గురువారం (జూలై 10) తన దగ్గరున్న లైసెన్స్ రివాల్వర్?తో అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురిని కాల్చి చంపాడు.

# తన నివాసంలో విగతజీవురాలిగా కనిపించిన మహిళా ప్రొఫెసర్



**హైదరాబాద్ పెన్ పవర్:**మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో 55 ఏళ్ల మహిళా ప్రొఫెసర్ ప్రజ్ఞా అగర్వాల్ తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమె ఇంట్లో పదునైన ఆయుధంతో కోసుకున్న గాయాలు, మెడపై కోతలు ఉండటంతో ఇది ఆత్మహత్యగా భావిస్తున్నారు. అయితే, పోలీసులు దీన్ని అసాధారణ మరణంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాల కోసం పోస్టమార్టం నివేదిక కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం పనిమనిషి ప్రజ్ఞా అగర్వాల్ ఇంటికి వచ్చి చూసేసరికి ఆమె విగతజీవిగా పడి ఉన్నారు. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా, ప్రజ్ఞా మణికట్టు, మెడపై లోతైన గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఇంట్లో రక్తం మరకలు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో ఆత్మహత్య చేసుకున్నట్లు అనిపించినప్పటికీ, అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు సంబంధించిన వ్యక్తులను విచారిస్తున్నామని, ఆమె ఇంట్లో లభించిన ఆధారాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. గాయాలు ఆమె చేసుకున్నవేనా, లేదా ఎవరైనా దాడి చేశారా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజ్ఞా అగర్వాల్ ఆత్మహత్య చేసుకునేందుకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమె వ్యక్తిగత జీవితం, వృత్తిపరమైన వివరాలను సేకరిస్తున్నారు. ఆమె సన్నిహితులు, బంధువులు, సహోద్యోగుల నుంచి సమాచారం రాబడుతున్నారు.

# వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

- **తొలగించేందుకు అమెరికా సిద్ధం**
- **తొలగింపు జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, 246 మంది దౌత్యవేత్తలు**
- **లేఆఫ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:**డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు జాబితాలో 1,107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నారని సమాచారం. సంబంధిత వర్గాల సమాచారం మేరకు, వీరికి లేఆఫ్ నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజుల పాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత వారిని అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యతలపై దృష్టి సారించామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో పాటు వారి మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాయి. అయితే, ప్రస్తుత మరియు మాజీ దౌత్యవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యల వలన విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలు అందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై దీని ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# గాజాలో భారీగా పెరిగిన నిత్యావసర ధరలు..
# ఆహార పదార్థాలు కొనేందుకు బంగారం అమ్మేశాడు!

- ఇజ్రాయెల్ దాడులతో గాజాలో దారుణ పరిస్థితులు
- యుద్ధం కారణంగా పని చేయని ఏటీఎంలు, బ్యాంకులు
- నగదు లేక ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజాలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత తీవ్రంగా ఉందని, ధరలు కూడా భారీగా పెరిగాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. యుద్ధం కారణంగా అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు కూడా పని చేయడం లేదు. దీంతో నిత్యావసర వస్తువుల కోసం అక్కడి ప్రజలు అధిక కమీషన్ తీసుకునే దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బంగారాన్ని కూడా విక్రయించి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసిన వారు కూడా ఉన్నారు. గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను వినియోగిస్తారు. కానీ టెల్ అవివ్ దీనిని నిలిపివేయడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. గాజాలోని సంపన్న వర్గాలు బ్యాంకుల నుండి తమ డబ్బును విడిపించుకొని దేశం వదిలి వెళ్లిపోయారు. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో మధ్యవర్తులు షెకెల్స్‌ను డాలర్లలోకి మార్చేందుకు 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏం కొనుగోలు చేయాలన్నా నగదు లేక, ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని షాహిద్ అజ్జూర్ అనే మెడికల్ షాపు యజమాని వాపోయారు. ఆహార పదార్థాల కొనుగోలు కోసం తన వద్ద ఉన్న బంగారాన్ని కూడా విక్రయించానని చెప్పాడు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయ్యేదని, ఇప్పుడు అది 12 డాలర్లకు పెరిగిందని మరో స్థానికుడు వాపోయాడు. యుద్ధానికి ముందు కిలో 2 డాలర్లుగా ఉన్న చక్కెర ధర ఇప్పుడు 80 నుండి 100 డాలర్లకు పెరిగిందని చెప్పాడు. పెట్రోల్ లీటర్ ధర 25 డాలర్లుగా ఉందని వాపోయాడు

# చెత్తను ఎలా వేరు చేయాలో తెలియదా?...
# అమెరికాలో ప్రజలను తిట్టే ఏఐ చెత్త బండ్లు!

- అమెరికాలో వ్యర్థాల నిర్వహణ కోసం ఏఐ ఆధారిత చెత్త బండ్లు
- తొలిసారిగా సెంటర్ విల్లే నగరంలో ప్రవేశం
- ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు కలిసి ఉంటే ఇంటి యజమానికి హెచ్చరిక సందేశాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వ్యర్థాలను సక్రమంగా వేయని వారిని గుర్తించి మందలించే కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత చెత్త ట్రక్కులను అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. ఇక్కడి సెంటర్ విల్లే నగరంలో పెరుగుతున్న వ్యర్థాల నిర్వహణ సమస్యకు పరిష్కారంగా ఈ కొత్త సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఈ చెత్త లారీల్లో అమర్చిన ప్రత్యేక కెమెరాలు, సెన్సార్లు చెత్త బుట్టల్లో వేసిన వ్యర్థాలను విశ్లేషిస్తాయి. ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ఇతర వ్యర్థాలు కలిసి ఉంటే లేదా రీసైకిల్ చేయాల్సినవి సాధారణ చెత్తలో వేసి ఉంటే, ఆ ఇంటి యజమానికి హెచ్చరిక సందేశం వెళుతుంది. తొలుత ఈ హెచ్చరికలతో ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించిన అధికారులు, నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించే అవకాశం కూడా ఉంది. హ్యూస్టన్ నగర పారిశుద్ధ్య విభాగం ప్రతినిధి ఒకరు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నగరంలో రీసైక్లింగ్ ప్రక్రియను మెరుగుపరచడానికి, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజలు బాధ్యతగా వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్‌కు సహకరించాలని కోరుతున్నాం" అని తెలిపారు.

అయితే, ఈ కొత్త విధానంపై కొందరు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే చర్యగా అభివర్ణిస్తున్నారు. మరికొందరు సాంకేతిక సమస్యల వల్ల తప్పుడు హెచ్చరికలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మొత్తానికి, హ్యూస్టన్ నగరంలో ప్రవేశపెట్టిన ఈ సరికొత్త ఏఐ చెత్త ట్రక్కులు వ్యర్థాల నిర్వహణలో ఎంతవరకు ప్రభావం చూపుతాయో వేచి చూడాలి. ఈ ప్రయత్నం విజయవంతమైతే, ఇతర నగరాలు కూడా ఇదే తరహా విధానాలను అనుసరించే అవకాశం ఉంది.

## పాకిస్థాన్ దాడిలో భారత్‌కు నష్టం కలిగిందన్న విదేశీ మీడియా ప్రచారంపై స్పందించిన అజిత్ దోవల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ దాడిలో భారత్‌కు నష్టం వాటిల్లిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్ దాడుల్లో భారత్‌కు నష్టం జరిగిందని ఒక్క ఆధారం చూపించాలని ఆయన సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించినట్లు చెప్పారు. మన సైన్యం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను మట్టుబెట్టిందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లిందని చేస్తున్న ప్రచారం సరికాదని అన్నారు. అదే సమయంలో పాకిస్థాన్, పీవోకేలలో ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మన సైన్యం కచ్చితత్వంతో దాడులు నిర్వహించిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా బయటకు వచ్చాయని తెలిపారు. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా బయటకు రాలేదని, నిజంగానే నష్టం జరిగిందని భావిస్తే ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఆయుధ సంపత్తిని దేశీయంగా రూపొందిస్తోందని అజిత్ దోవల్ తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌లోని పలు వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఢిల్లీ లక్ష్యంగా పాకిస్థాన్ ప్రయోగించిన ఫతాహ్11 బాలిస్టిక్ క్షిపణులను భారత్ బలగాలు మధ్యలోనే సమర్థవంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## రేణుకా చౌదరిపై నమోదైన కేసును
## కొట్టివేసిన ఎస్సీ, ఎస్టీ కోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ఖమ్మం కోర్టులో ఊరట లభించింది. ఆమెపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కోర్టు కొట్టివేసింది. కేసు వివరాల్లోకి వెళితే... 2014లో తనకు, లేదా తన భర్తకు వైరా ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని చెప్పి రేణుకా చౌదరి మోసం చేశారంటూ భూక్య రాంజీ భార్య కళావతి పోలీసులకు

ఫిర్యాదు చేశారు. కోర్టును కూడా ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఖమ్మం జిల్లా కోర్టులోని ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానంలో విచారణ కొనసాగింది. అయితే రేణుకపై ఆరోపణలు రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ జడ్జి తీర్పును వెలువరించారు. రేణుక తరపున సీనియర్ న్యాయవాదులు నిరంజన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి వాదనలు వినిపించారు.

## హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట



**హైదరాబాద్ పెన్ పవర్:**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో భారీ ఉరట లభించింది. ఆయనపై బీజేపీ దాఖలు చేసిన పరువునష్టం కేసును హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. 2023 ఎన్నికల సమయంలో... 'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఇందులో సిద్ధరామయ్య, రాహుల్ గాంధీ, డీకే శివకుమార్ పేర్లను చేర్చింది. బీజేపీ లంచం తీసుకున్నట్టు 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. కర్ణాటకలోని బీజేపీ ప్రభుత్వంలో పదవులు, కాంట్రాక్టులకు లంచాల రేట్లను నిర్ణయించిందని ఆరోపించింది. ఈ ప్రకటన ద్వారా తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ బీజేపీ పరువునష్టం దావా వేసింది. ఈ కేసును ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేయడంతో కాంగ్రెస్ నేతలకు భారీ ఊరట లభించింది.

## రూ. 5 కే బ్రేక్ ఫాస్ట్.. 6 రోజులు 5 వెరైటీలు.. ఇందిరమ్మ క్యాంటీన్లలో మెనూ ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఇందిరమ్మ క్యాంటీన్లలో బ్రేక్ ఫాస్ట్ మెనూ రెడీ అయ్యింది. సామాన్య ప్రజలకు రూ.5కే రోజుకో వెరైటీ బ్రేక్ ఫాస్ట్ ను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆరు రోజులు ఐదు వైరైటీల బ్రేక్ ఫాస్ట్ మెనూ రెడీ చేసింది. మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ ఉప్మా, పొంగల్, ఇడ్లీ, పూరీ పెట్టనుంది. మొత్తం ఒక్క ప్లేట్ కు ధర రూ.19 నిర్ణయించింది. ప్రజల నుంచి నుంచి ఒక్కో ప్లేట్ కు రూ. 5 వసూలు చేయనుంది. మిగతా రూ.14 ఖర్చును జీహెచ్ఎంసీ భరించనుంది. హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ మెనూను అందించనుంది. హైదరాబాద్‌లోని 150 ఇందిరమ్మ క్యాంటీన్లలో ఈ అల్పాహార పథకాన్ని మొదటగా అమలు చేయనున్నారు. కొత్త కంటైనర్ క్యాంటీన్లను కూడా 139 ప్రాంతాల్లో రూ. 11.43 కోట్లతో ఏర్పాటు చేయాలని %+ఎవీజ% నిర్ణయించింది. గతంలో ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు మార్చిన సంగతి తెలిసిందే.

**ఆరు రోజులు ఇలా**

మొదటి రోజు: మూడు మిల్లెట్ ఇడ్లీలు (సాంబార్, చట్నీ,పొడి)
రెండో రోజు : మిల్లెట్ ఉప్మా(సాంబార్,మిక్స్ చట్నీ)
మూడో రోజు : పొంగల్(సాంబర్ ,చట్నీ)
నాల్గో రోజు : మూడు ఇడ్లీలు( సాంబార్,చట్నీ)
ఐదో రోజు : పొంగల్ (సాంబార్,చట్నీ)
ఆరో రోజు : మూడు పూరీలు(ఆలూ కుర్మా)

# నరాలు దెబ్బతిన్న విషయం ఈ 5 సంకేతాలతో చెప్పేయొచ్చు!

- మారుతున్న జీవనశైలితో అనేక అనారోగ్య సమస్యలు
- ముఖ్యంగా నరాల బలహీనత వేధిస్తున్న వైనం
- నరాల డ్యామేజి జరిగితే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి!



**హైదరాబాద్ పెన్ పవర్:**మన జీవనశైలిలో వస్తున్న మార్పుల కారణంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా, నరాల బలహీనత అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్య. దీనిని ముందుగా గుర్తిస్తే తీవ్ర పరిణామాలను నివారించవచ్చు. శరీరంలో నరాల బలహీనత ఏర్పడినప్పుడు కనిపించే ముఖ్యమైన 5 హెచ్చరిక సంకేతాలను ఇప్పుడు తెలుసుకుందాం.

1. తిమ్మిర్లు, స్పర్శ కోల్పోవడం లేదా మంటగా అనిపించడం: శరీరంలోని కొన్ని భాగాలలో తిమ్మిర్లు రావడం, స్పర్శ తెలియకపోవడం లేదా మంటగా అనిపించడం నరాల బలహీనతకు ఒక ముఖ్యమైన సంకేతం.

2. కండరాలు బలహీనంగా మారడం, శరీర సమతుల్యత కోల్పోవడం: కండరాలు క్రమంగా బలహీనపడటం, తరచుగా బ్యాలెన్స్ తప్పడం కూడా నరాల బలహీనతకు సూచన కావచ్చు. కొన్ని సందర్భాల్లో, సరైన నరాల సంకేతాలు అందకపోవడం వల్ల కండరాలు కుంచించుకుపోవచ్చు (క్షీణించవచ్చు).

3. తీవ్రమైన, గుచ్చుకునే లేదా లోతైన నొప్పి: శరీర భాగాల్లో సూదిలా గుచ్చుకున్నట్టుగా, లేదా తీవ్రమైన నొప్పి తరచుగా నరాల సమస్యల వల్ల కలుగుతుంది.

4. శరీర విధులు సరిగ్గా పనిచేయకపోవడం: కొన్నిసార్లు నరాల బలహీనత కారణంగా శరీరంలోని సాధారణ విధులు కూడా ప్రభావితం కావచ్చు. ఉదాహరణకు, జీర్ణక్రియలో సమస్యలు, మూత్రాశయం లేదా ప్రేగు కదలికల్లో మార్పులు వంటివి నరాల బలహీనత వల్ల సంభవించవచ్చు.

5. స్పర్శలో మార్పులు: స్పర్శలో మార్పులు రావడం, అంటే చల్లగా లేదా వేడిగా ఉన్నది సరిగ్గా తెలియకపోవడం, అలాగే కళ్ళు మూసుకున్నా శరీర భాగాలు ఏ స్థితిలో ఉన్నాయో గుర్తించలేకపోవడం వంటి సమస్యలు కూడా నరాల బలహీనత వల్ల వస్తాయి. తరచుగా అచేతనంగా ఉన్నట్టు అనిపించడం మరియు చేతిలోని వస్తువులు పడిపోవడం కూడా దీని లక్షణాలే. తీవ్రమైన నష్టం కొన్నిసార్లు శరీరంలోని కొన్ని ప్రాంతాల్లో పక్షవాతానికి లేదా పాక్షిక పక్షవాతానికి దారితీయవచ్చు.

ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# నా చివరి శ్వాస వరకు ఇలాగే!: రాజీనామా ఆమోదం తర్వాత రాజాసింగ్ ట్వీట్

- చివరి శ్వాస వరకు సమాజం కోసం, హిందువుల హక్కుల కోసం గొంతు వినిపిస్తానన్న రాజాసింగ్
- జాతీయవాదం, సనాతన ధర్మ రక్షణ, హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటానని స్పష్టీకరణ
- తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తేవాలని లక్షలాది మంది కార్యకర్తలు కష్టపడుతున్నారన్న రాజాసింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ అధిష్ఠానం తన రాజీనామాను ఆమోదించిన అనంతరం గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పదవుల కోసం తాను ఈ నిర్ణయం తీసుకోలేదని, తుది శ్వాస వరకు సమాజ సేవలో నిమగ్నమవుతానని, హిందూ సమాజం హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని ఆయన ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

సుమారు 11 సంవత్సరాల క్రితం తాను బీజేపీలో చేరిన విషయాన్ని రాజాసింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పాటు హిందువుల హక్కుల పరిరక్షణ కోసం తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఆ తరువాత బీజేపీ తనపై నమ్మకంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యే టిక్కెట్టును ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన బీజేపీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

తన రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించిందని ఆయన తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తాను పదవి కోసం, అధికారం కోసం లేదా వ్యక్తిగత కారణాల కోసం రాజీనామా చేయలేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. హిందుత్వ సేవ కోసమే తాను జన్మించానని, తుది శ్వాస వరకు హిందుత్వం కోసం పాటుపడతానని ఆయన పేర్కొన్నారు. హిందుత్వం, జాతీయవాదం, సనాతన ధర్మ పరిరక్షణకు తాను ఎల్లప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.